నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
25 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు




# నేషనల్ హైవే నాలుగు లైన్లుగా విస్తరణ..!

- రూ.5,417 కోట్లతో 21 చోట్ల బైపాస్‌లు ఏర్పాటు
- 219 కిలో మీటర్ల పొడవున విస్తరణ
- వినుకొండ - గుంటూరు రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరణ
- రాష్ట్ర ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురుచూపు
- గుంటూరు జిల్లాలో నేషనల్ హైవే లైన్‌లకు మోక్షం..

ఏపీలో మరో నేషనల్ హైవే విస్తరణకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. నేషనల్ హైవే-544డిలో రెండు ప్యాకేజీలుగా నాలుగు లైన్ల విస్తరణకు లైన్ క్లియర్ అయ్యింది. మొత్తం 219 కిలో మీటర్లను నాలుగు లైన్లుగా హైవేను విస్తరించనున్నారు. మొత్తం రూ.5,417 కోట్లు కేటాయించనున్నారు.. మొత్తం 21 చోట్ల బైపాస్‌లను కూడా నిర్మించనున్నారు. నేషనల్ హైవే విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలో మరో నేషనల్ హైవే విస్తరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జాతీయరహదారి-544డి నీ పూర్తిస్థాయిలో విస్తరిస్తారు. ఈ విస్తరణ పరిధిలోకి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు హైవేలు కూడా వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంమొత్తం రూ.5,417 కోట్లు కేటాయించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. తొలుత పల్నాడు జిల్లాలోని వినుకొండ -గుంటూరు రహదారిని నాలుగు వరుసల హైవేగా విస్తరిస్తారు. ఈ మేరకు అధికారులు ప్లాన్ ను రూపొందించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నేషనల్ హైవేలను పూర్తిస్థాయిలో విస్తర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. తాజాగా జాతీయరహదారి-544డిలో అనంతపురం నుంచి గుంటూరు వరకు రెండు కీలక ప్యాకేజీలననాలుగు లైన్లుగా విస్తరణకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. కర్నూలు జిల్లా బుగ్గ నుంచి ప్రకాశం జిల్లా గిద్దలూరు మిగతా 3వ పేజీలో

పెండింగ్‌లో ఉన్న నేషనల్ హైవే రోడ్లలో ఈ ఐదేళ్ల లోగా పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రధానంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వినుకొండ నుండి గుంటూరు వరకు పేరేచర్ల మీదుగా సుమారు 85 కి మీ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరిస్తారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసి ఈ రోడ్లకు మోక్షం కలిగిస్తోంది. ఈ రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరించాలని గత కొన్ని సంవత్సరాల నుంచి పల్నాడు వాసులు కోరుతున్నారు. వారి కోరిక ఇప్పుడు నెరవేరినట్లే. నేషనల్ హైవే లోని544 డిలో ఏర్పాటు చేసిన రెండు ప్యాకేజీలను ఈ దఫా పూర్తిగా విస్తరిస్తారు. ఇందుకోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 219 కి మీ విస్తరణకు రూ.5,417 కోట్లు నిధులు కేటాయించింది. ఈ ప్యాకేజీలో 21 ప్రాంతాల్లో బైపాస్ రోడ్లను కూడా నిర్మిస్తారు. ఇందులో గుంటూరు జిల్లాలోని పలు హైవేలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. హైవేలను పూర్తిస్థాయిలో విస్తరించే పనులపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అనంతపురం నుంచి ముచ్చుకోట, గిద్దలూరు, వినుకొండ మార్గోలో 25 కి మీ పరిధిలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో నాలుగు లైన్లు విస్తరించాలంటే కేంద్ర ప్రభుత్వ అటవీ శాఖ అనుమతులు అవసరం. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అనుమతులు సత్వరమే ఇవ్వాల్సిన అవసరం ఉంది. అనుమతులు రావటంలో జాప్యం జరిగితే ఈ అటవీ ప్రాంతంలో ఉన్న 25 కి మీ రోడ్డులు రెండు లైన్ల విస్తరణకే . పరిమితం చేసే అవకాశం ఉంది..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




## వామ్మో... ఈ పోస్టు మ్యాన్ మాకొద్దు..!

- ఉత్తరాల బట్వాడాలో కిరికిరి చేస్తున్న ఘనుడు
- అసభ్యకర డ్రస్సులో డ్యూటీ చేస్తున్న ఉద్యోగి
- నిర్లక్ష్యంగా సమాధానం

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరు గ్రామ పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తు పోస్ట్ మ్యాన్ గ్రామస్తులకు సక్రమంగా ఉత్తరాలు, ఇతర పోస్ట్ ఆఫీస్ సేవలను అందించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అతనికి వచ్చిన లేఖలు, అత్యవసరమైన బ్యాంకు లెటర్లు, ఏటీఎం కార్డులను సక్రమంగా అందివ్వటం లేదని పలువురు గ్రామస్తులు లేఖలు, ఇతర పోస్ట్ ఆఫీస్ కి వచ్చే పత్రాలను మ్యాన్ లేటుగా ఇవ్వటం వల్ల గ్రామస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, తరచూ అనేక మిగతా 3వ పేజీలో

## రూ.3.9 కోట్లతో కోటప్పకొండ రోడ్డు నిర్మాణం

**ఎమ్మెల్యే కోరగానే నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కు.ధన్యవాదాలు తెలిపిన నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం కోటప్పకొండ రహదారి నిర్మాణ పనులు రూ.3.9 కోట్లతో చేపట్టారు. మహా శివరాత్రి వేడుకలకు కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులు సరైన రోడ్ లేక ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు కిందటి నెలలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తెచ్చారు. అప్పట్లో ఆయన ఎమ్మెల్యే ప్రతిపాదనపై తక్షణమే స్పందించి రూ. 3.9 కోట్ల నిధులతో ఎనిమిది కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు వేగంగా చేయాలని స్పష్టం చేశారు. ఇందుకుగాను శుక్రవారం నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చి పవన్ కళ్యాణ్ ను కలిశారు. కోటప్పకొండ రోడ్డు పనులకు నిధులు కేటాయించి మహా శివుని భక్తులకు ఇబ్బందులు లేకుండా చేసినందుకు పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియచేశారు. వచ్చే నెలలో జరగనున్న కోటప్పకొండ తిరునాళ్లకు విచ్చేయవలసిందిగా ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానాన్ని అందించారు.

## నరసరావుపేటలో గృహ నిర్మాణ శాఖ మంత్రి అధికారులతో సమీక్ష

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావు పేట అర్బన్ హౌసింగ్ లేఅవుట్ లో శుక్రవారం రాష్ట్ర గృహనిర్మాణ, ఐ అండ్ పిఆర్ శాఖల మంత్రి కొలుసు.పార్ధ సారధి సమీక్షా సమావేశం ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, పల్నాడు జిల్లా అధికారులు పాల్గొన్నారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పల్నాడు జిల్లా కలక్టర్ పి.అరుణ్ బాబు,అధికారులు ఆయా శాఖలకు సంబంధించి పలు అంశాలను మంత్రి కి సమావేశంలో వివరించారు. కాలనీలలో రహదారులను మార్చి నెలాఖరులోగా పూర్తిచేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారథి హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు మంచినీరు అందిచటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారుల ఆయన ఆదేశాలు జారీ చేశారు.




## తైక్వాండో కలర్ బెల్ట్ పోటీలు

**-వివరాలు వెల్లడించిన మాస్టర్ నరేంద్ర**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**మంగళగిరి– తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజలో ఈగల్ మార్షల్ ఆర్ట్ క్లబ్ ఆవరణలో తైక్వాండో కలర్ బెల్ట్ పోటీలు నిర్వహించినట్లు తైక్వాండో నేషనల్ రిఫరీ, మాస్టర్ చిల్లపల్లి నరేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తైక్వాండో కలర్ బెల్ట్ పోటీల్లో మంగళగిరికి చెందిన యూ.ధనుష్ రెడ్ బెల్ట్ సాధించగా, ఈ.లిఖిత్, డి.సోమ హర్ష , బి.జశ్విత, బి.భువన్, డి.జశ్విత, డి.సాయి కార్తిక్, ఎస్. జై శ్రీకర్ రెడ్డి, బి.లిఖిల్ రెడ్డి, ఎస్.మోక్షిత్ రెడ్డి, ఎన్.నేహశ్రీ, ఈ.ధీరజ్, బి.ఇషిత యెల్లో బెల్ట్ కు అర్హత సాధించినట్లు చెప్పారు. అలానే ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్ నేర్చుకోవడం వలన మనలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని అన్నారు. మార్షల్ ఆర్ట్ నేర్చుకోవడం ద్వారా స్పోర్ట్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ విభజించడం వల్ల అన్యాయం జరుగుతోంది



**పెదకాకాని,మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన మద్యం పాలసీలో గీత కులాల రిజర్వేషన్‌లలో జిల్లా వ్యాప్తంగా గౌడ్ –4, గౌడ –9, అని ప్రకటించారని, బీసీ –బి (నెం –4) సర్టిఫికెట్ వాడుక భాషలో పలికే పదాలను బట్టి లేదా సర్టిఫికెట్‌లో పదాలు మారి ఉండొచ్చు కానీ మేమంతా ఒకటే కులం పేరుతో ఉన్నామని ఇప్పుడు ప్రకటించిన మద్యం షాపుల రిజర్వేషన్లలో కుల ధ్రువీకరణ పత్రంలో అక్షరం మార్పు వలన ఆ మార్పు రిజర్వేషన్ విభజించడం వలన అన్యాయం జరుగుతోందని తెలిపారు. గౌడ్ & గౌడ అనే రెండు పేర్లకు రిజర్వేషన్ వర్తించే విధంగా ప్రభుత్వం ఆలోచన చెయ్యాలని, లేదా, గౌడ్ & గౌడ సర్టిఫికెట్లో సవరణకు రెవిన్యూ డివిజన్లోని ఎమ్మార్వోలకు ఆదేశాలు ఇచ్చి గౌడ & గౌడ్ ఎవరికి ఏది కావాలి అంటే అది ఇచ్చే విధంగా చూడాలని, లేకపోతే తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం యొక్క మంచి ఆలోచనను, కొంతమంది స్వార్థపరులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని వినతి ఇలా కలెక్టర్ విజయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అనుమోలు ఏడుకొండలగౌడ్, కుక్కల రాంప్రసాద్,మోర్ల వెంకటకృష్ణ, గుడిపల్లి నవీన్ కృష్ణ, ఉప్పల వెంకటశివరావు, క్రోసూరు పూర్ణచంద్రరావు, ఉప్పల రామ్మూర్తి, జంపాని పరశురాం, కీర్తి వెంకయ్య, జల్లెల వెంకటేశ్వర్లు, తదితరులు గౌడ సంఘం నాయకులు కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన జేసీ భార్గవ్ తేజ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్. ఏ భార్గవతేజ పరిశీలించారు. గ్రామంలో ఈనెల 20 నుంచి జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని. పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామంలో జరుగుతున్న 14 ఎకరాల రీ సర్వే కార్యక్రమంపై అధికారులు తెలిపారు. గ్రామాన్ని క్లస్టర్లుగా విభజించి రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రైతులకు అవగాహన కల్పించి రీ సర్వేని పగడ్బందీగా అమలు చేస్తున్నామని భార్గవతేజ పేర్కొన్నారు. కార్యక్రమంలో జెసి వెంట అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ జిల్లా సర్వేయర్ పవన్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే పార్థసారధి, ఎంఆర్ఓ ఐ. సునీత, రీసర్వే డిప్యూటీ తాసిల్దార్. ప్రశాంతి, మండల సర్వేయర్ సత్యనారాయణ ,ఆర్ ఐ త్రివేణి ,వీఆర్వోలు ,సర్వే అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీ ఎన్నికకు 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు







**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ స్థాయి సంఘం (స్టాండింగ్ కమిటీ) ఎన్నికకు 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు చే ఎన్నికల అధికారిగా నియమింపబడిన నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, స్టాండింగ్ కమిటీ ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ

**స్టాండింగ్ కమిటి ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు**

స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు ఈ నెల 16న నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 3న ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 22 నుండి 24 వరకు 17 మంది నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. నామినేషన్లను ఈ నెల 27న ఉదయం 11 గంటల నుండి స్క్రూట్నీ చేసి, అనంతరం అర్హత కల్గిన నామినేషన్లను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్లను వరుసగా పోతురాజు సమత, కొమ్మినేని కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీదుర్గ, తేలుకుట్ల హనుమాయమ్మ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, షేక్ మీరావలి, ఈరంటి వర ప్రసాద్, షేక్ రోషన్, యాట్ల రవి కుమార్, అచ్చాల వెంకట రెడ్డి, అడకా పద్మావతి, రాజలత బూసి, అంజలి మద్రి, పఠాన్ రిహాన, దూపాటి వంశీబాబు, గోపి శ్రీనివాస్ లు దాఖలు చేశారని తెలిపారు.





## బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలో పెద్దవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినులు ప్లకార్డులతో బాలికా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఐదవ తరగతి బాలిక పూజశ్రీ మదర్ థెరిసా వేషధారణతో ఇచ్చిన సందేశం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగని, ఒక్క బాలికకు చదువు చెప్పించడం అంటే మొత్తం కుటుంబానికి చదువు చెప్పించడమే అవుతుందని తెలియజేస్తూ బాలికలను చక్కగా చదివించాలని గ్రామస్తులను కోరారు. అమ్మాయిలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొంటున్న వివిధ రకాల సాంఘిక వివక్ష, దోపిడీని నివారించడానికి బాలికల చదువు ఒక్కటే పరిష్కారమని తెలియజేస్తూ బాలికలందరూ చక్కగా చదువుకొని రాణించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెనాలిలో పరిటాల రవీంద్రకు ఘన నివాళి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాయలసీమ ముద్దుబిడ్డ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20 వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ శుక్రవారం.ఘనంగా నిర్వహించారు స్థానిక తెనాలి రామలింగేశ్వర పేట తెదేపా పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని చెప్పారు. ఆయన బ్రతికున్నంత కాలం కూడా బడుగు బలహీనవర్గాలపేదల అభ్యున్నతి కోసం పాటుపడ్డారన్నారు. ఆనాడు ఆయన ఎంతోమందికి పేదలకు వివాహాలు , సామూహిక వివాహాలు జరిపిస్తూ పేదలకు అండదండలు అందజేశారని చెప్పారు.అటువంటి మహా నాయకుడిని దారుణంగా కొన్ని కిరాయి మూకలు హతమార్చడం దారుణం అన్నారు. అప్పట్లో తెదేపా ఒక గొప్ప నేతను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఆయన తనయుడు పరిటాల శ్రీరామ్ తెదేపా కార్యకర్తలకు అండగా ఉన్నారని చెప్పారు. కందుల వేణు వర్ధన్ తో పాటు పలువురు తెదేపా నేతలు పరిటాల రవీంద్ర కు ఘనంగా నివాళులు అర్పించారు.

# బాలికా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** బాలికా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పట్టణ ఎస్ఐ వి. హరిబాబు అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం ప్రోగ్రాం గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ జైలు ప్రొటెక్షన్ ప్రాజెక్టు ఇంచార్జ్ సిస్టర్ లత ఆధ్వర్యంలో బాలికా సంరక్షణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శ్రీ హరిబాబు మాట్లాడుతూ... జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్టేషన్లో తన చేతుల మీదుగా పోస్టర్స్ ను రిలీజ్ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించి పోస్టర్లను అంటించాలని సూచించారు. అనంతరం నగరంలోని సీకే మహిళా ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కే అనూష మాట్లాడుతూ... బాలికల సంరక్షణకు 54 హక్కులు ఉన్నాయని వాటిలో నాలుగు ప్రధానమైన వాటిని తెలుసు కోవాల న్నారు. వాటిలో ముఖ్యంగా లైంగిక నేరాలు నుండి బాలలను రక్షించే చట్టం, ఫోక్సో చట్టం, బాలికల వివాహాల నిర్మూలన చట్టం, కార్మిక నిర్మూలన చట్టాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికల సంరక్షణకు ఏర్పాటుచేసిన

**పట్టణ ఎస్ఐ శ్రీహరి బాబు**

112,1098 టోల్ ఫ్రీ నెంబర్స్ పై కూడా అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండి బాగా చదువుకుంటే భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకుంటారన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు ఆకర్షణకు లోనై ప్రేమ పేరుతో మోసపోతున్నారని అన్నారు. పాఠశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే టోల్ ఫ్రీ నెంబర్స్ కు వెంటనే కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాజా శ్రీనివాసరావు, గుడ్ షెఫర్డ్ సిబ్బంది నేలటూరి నాగమణి, జొన్నకూటి ఇశ్రాయేలు, బొల్లా విజయ రాఘవ, అంగన్వాడి సూపర్వైజర్లు రత్నకుమారి విజయలక్ష్మి సిడిపిఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు





**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో ఘనంగా ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల టిడిపి పార్టీ, టిడిపి గ్రామ్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొర్జంపాడు, పిల్లుట్ల, మాచవరం, మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా టిడిపి కార్యకర్తకు లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రాభివృద్ధి, తెలుగువారి ఔన్నత్యం కోసం ప్రతిక్షణం కష్టపడుతున్న ఆయన నిండునూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నా అంటూ లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లుట్ల సర్పంచ్ ఎల్ శివ పార్వతి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడిగా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా ఉంటూ తన కష్టపడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ కు కృషి చేస్తున్నారన్నారు. పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధిలో మార్పులతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కత్తి సరోజిని శ్రీనివాసరావు, గడిపూడి సైదయ్య , టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఖాజావలి, బడుగుల శ్రీను, మాజీ ఎంపీటీసీ బి సత్యనారాయణ రాజు, ఎల్విఆర్ బ్రదర్స్, మాజీ ఎంపీటీసీ నరసింహారావు పుసలూ రీ రామయ్య పసుపులేటి పూర్ణయ్య , నియోజకవర్గ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కావాట్ కోటేశ్వరరావు, నియోజవర్గ మైనార్టీ నాయకులు అబ్దుల్లా, సయ్యద్ అబ్దుల్లా, టిడిపి మండల ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో... ఈ పోస్టు మ్యాన్ మాకొద్దు..!

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పడుతున్నారు. అదేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తే సరైన రీతిలో సమాధానం చెప్పటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బాధ్యతారాహిత్యం ప్రవర్తన వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తనకు అనుకూలమైన వారికి సకాలంలో ఉత్తరాలు, ఇతర లేఖలు బత్వాడ చేస్తూ మిగిలిన వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని చెబుతున్నారు. ప్రతి నెలా ఠంచనుగా జీతం తీసుకుంటున్న ఈ ఉద్యోగి బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆఫ్ సైజు నిక్కర్లు వేసుకుని డ్యూటీకి వస్తున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. విధులు సక్రమంగా నిర్వర్తించకపోగా గ్రామస్తులకు సరైన సమాధానం చెప్పటం లేదని పలువురు వాపోతున్నారు. ఇతని తీరును పరిశీలిస్తే . గతంలో వెల్లటూరు కు ఒక మహిళ పాన్ కార్డ్ అప్లై చేయగా ఆ పాన్ కార్డు వచ్చినా సరే ఆమెకు అందించకుండా తీవ్ర తాత్సారం చేసినట్లు తెలిసింది. ఆమెకు ఆ పాన్ కార్డు అప్లై చేసిన మీసేవ వ్యక్తికి పెద్ద గొడవ జరిగింది. తరువాత ఆ పాన్ కార్డు పై పోస్ట్ ఆఫీస్ లో ఉన్న ఒక వ్యక్తిని అడిగి ఆ నెంబర్ ద్వారా ట్రాక్ చేయగా అది ఆరు నెలల క్రితమే వచ్చినట్టు తెలిసింది. ఆ పాన్ కార్డు పోస్ట్ మ్యాన్ ఆమెకు అందించకుండా పక్కన పడవేసినట్టు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న ఆ మహిళ పోస్ట్ మాన్ ని అడుగగా ఆమెకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు తెలిసింది అదేవిధంగా డ్వాక్రా గ్రూప్ కు సంబంధించిన చెక్కుబుక్కు పోస్ట్ ఆఫీస్ కి రాగా వాళ్ళని కూడా అదే విధంగా ఇబ్బంది పెట్టారని ఆ గ్రూప్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే గ్రామంలో విశ్వకర్మ యోజనకు సంబంధించి ఒక వ్యక్తికి 20వ తారీకు మెసేజ్ రాగా ఆ మెసేజ్ ని చూసుకొని పోస్ట్ ఆఫీస్ నుంచి ఏమి రాకపోవడంతో అతను నాలుగు రోజులు వెయిట్ చేసి పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి అడగగా సదరు వచ్చిన వ్యక్తితో పోస్ట్మాన్ అడ్డుగోలుగా మాట్లాడినట్లు సమాచారం. మీ కార్డులు ఏమైనా ఉంటే వారం తర్వాత ఇస్తానని బుకాయిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఏ రోజు వచ్చి ఉత్తరాలు, కార్డులు అదే రోజు ఇవ్వాలి కదా అని సదరు వ్యక్తి ప్రశ్నిస్తే అప్పుడు అతని కార్డు ఇచ్చినట్లు తెలిసింది. ఈ విధంగా ఈ పోస్ట్ మాన్ తో నిత్యం గ్రామంలో ఏదో ఒకచోట గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా అయితే పోస్ట్ ఆఫీస్ పట్ల ఇప్పటివరకు ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం మీద నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ ఇతనిపై వస్తున్న ఆరోపణలపై గ్రామస్తులను సంప్రదించగా మరిన్ని ఆరోపణలు చేశారు. ఈ పోస్ట్ మాన్ ఇప్పుడే కాదండి గతంలో కూడా ఇతను అదే విధంగా ప్రవర్తించేవాడు సమయానికి మాకు ఉత్తరాలు కానీ పోటీ పరీక్షల, కాలేజీ విద్యార్థుల కుసంబంధించిన హాల్ టికెట్స్ . కూడా సక్రమంగా ఇచ్చేవారు కాదని చెప్పారు, ఇతనిపై పోస్ట్ ఆఫీస్ పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఇక్కడి నుంచి బదిలీ చేయాలని కోరారు. దీనిపై పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# నేషనల్ హైవే నాలుగు లైన్లుగా విస్తరణ..!

(మొదటి పేజీ తరువాయి)

మధ్య 135 కిలో మీటర్ల పరిధిలో తొలిసారి విస్తరణ ఉంటుంది.. పల్నాడు జిల్లా వినుకొండ నుంచి గుంటూరు మధ్య ఉన్న 84.80 కిలో మీటర్ల హైవేను పూర్తిస్థాయిలో ఆధునికరించి నాలుగు లైన్లుగా విస్తరిస్తారు. దీంతో ఎంతో కాలంగా వేచి చూస్తున్నా పల్నాడు ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. . మొత్తం 219.80 కిలోమీటర్లు విస్తరణ కోసం రెండు ఎలైన్‌మెంట్లకు మోర్త్ (కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ లైన్ క్లియర్ చేసింది. ఈ రెండు కీలక ప్యాకేజీల నిర్మాణానికి మొత్తం రూ.5,417 కోట్లను. కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఎన్‌హెచ్ఏఐఖర్చుకు ఇప్పటికే నిధులు కేటాయించాలనీ నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు ప్యాకేజీల్లో మొత్తం 21చోట్ల బైపాస్‌లు నిర్మించనున్నారు. ఈ మేరకు అనుమతి కూడా వచ్చింది. తక్షణమే టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్లకు గడువు విధించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు ఇప్పటికే పేపర్ వర్క్ గ్రౌండ్ లెవెల్ లో పూర్తి చేశారు. ఈ నేషనల్ హైవే 544డి అనంతపురం నుంచి ముచ్చుకోట, బుగ్గ, కైప, గిద్దలూరు, వినుకొండ మీదగా గుంటూరు వరకు ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో అనంతపురం నుంచి కర్నూలు జిల్లా బుగ్గ వరకు నాలుగు లైన్లుగా విస్తరణ పనులు ఇప్పటికే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2022లోనేగిద్దలూరు-వినుకొండ మధ్య 135 కి.మీ రెండు వరుసలుగా విస్తరించి అందుబాటులోకి తెచ్చారు. మిగిలిన బుగ్గ-గిద్దలూరు, వినుకొండ-గుంటూరు మధ్య ఈ నేషనల్ హైవే మాత్రం విస్తరించలేదు. తాజాగా ఈ రెండు చోట్ల కూడా నాలుగు లైన్లుగా విస్తరించనున్నారు. గిద్దలూరు-వినుకొండ మధ్య 135 కిలోమీటర్లు తప్ప.. మిగిలిన రోడ్డంతా నాలుగు లైన్లుగా ఇప్పటికే మారనుంది. కేంద్ర ప్రభుత్వం నేస్తల హైవే బోర్డు తాజా నిర్ణయంతో బుగ్గ-గిద్దలూరు మధ్య 135 కి.మీ విస్తరణ పనులు చేపడతారు.. అందులో 25 కిలో మీటర్లు నల్లమల అటవీ ప్రాంతం మీదుగా ఉంది. ఈ కారణంగా అక్కడ రెండు లైన్లుగా మాత్రమే విస్తరించాలను కున్నారు.. కానీ ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తితో నాలుగు వరుసలుగా విస్తరించేందుకు మోర్త్ కమిటీ ఆమోదం తెలిపింది. అయితే ఇక్కడ నాలుగు లైన్లుగా విస్తరించాలంటే.. రాష్ట్ర ప్రభుత్వం వివిధ అనుమతులకు ఇచ్చేందుకు సహకరించాల్సి ఉంటుంది. నల్లమల అటవీ ప్రాంతం కావడంతో ఒకవేళ నాలుగు లైన్లుగా విస్తరణకు అనుమతులు రాకపోతే.. ఆ 25 కిలో మీటర్లు మేరు హైవే రెండు లైన్లకే పరిమితం కావాలని కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించింది. వినుకొండ-గుంటూరు ప్యాకేజీలో రోడ్డు.. అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డులో పేరేచర్ల సమీపంలో కలిసేలా నిర్ణయించారు. మొత్తం మీద ఏపీలో నేషనల్ హైవేల విస్తరణకు అడుగులు వేగంగా పడుతున్నాయి. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలపై ఫోకస్ పెట్టింది.. కేంద్రం నుంచి అనుమతులు రాగానే పనుల్ని వేగవంత చేస్తోంది. పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

## బాలికా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### పట్టణ ఎస్ఐ శ్రీహరి బాబు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** బాలికా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పట్టణ ఎస్ఐ వి. హరిబాబు అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం ప్రోగ్రాం గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ జైలు ప్రొటెక్షన్ ప్రాజెక్టు ఇంచార్జ్ సిస్టర్ లత ఆధ్వర్యంలో బాలికా సంరక్షణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శ్రీ హరిబాబు మాట్లాడుతూ... జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్టేషన్లో తన చేతుల మీదుగా పోస్టర్స్ ను రిలీజ్ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించి పోస్టర్లను అంటించాలని సూచించారు. అనంతరం నగరంలోని సీకే మహిళా ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కే అనూష మాట్లాడుతూ... బాలికల సంరక్షణకు 54 హక్కులు ఉన్నాయని వాటిలో నాలుగు ప్రధానమైన వాటిని తెలుసుకోవాలన్నారు. వాటిలో ముఖ్యంగా లైంగిక నేరాలు నుండి బాలలను రక్షించే చట్టం, ఫోక్సో చట్టం, బాలికల వివాహాల నిర్మూలన చట్టం, కార్మిక నిర్మూలన చట్టాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికల సంరక్షణకు ఏర్పాటుచేసిన 112,1098 టోల్ ఫ్రీ నెంబర్స్ పై కూడా అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండి బాగా చదువుకుంటే భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకుంటారన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు ఆకర్షణకు లోనై ప్రేమ పేరుతో మోసపోతున్నారని అన్నారు. పాఠశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే టోల్ ఫ్రీ నెంబర్స్ కు వెంటనే కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాజా శ్రీనివాసరావు, గుడ్ షెఫర్డ్ సిబ్బంది నేలటూరి నాగమణి, జొన్నకూటి ఇశ్రాయేలు, బొల్లా విజయ రాఘవ, అంగన్వాడి సూపర్వైజర్లు రత్నకుమారి విజయలక్ష్మి సిడిపిఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వీరయ్య చౌదరి, రవి వర్ధంతి వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకాని టిడిపి కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రులు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి, పరిటాల రవి వర్ధంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. తొందరగా వారి చిత్రపటాలకు పూలమాలనే ఘన నివాళులు అర్పించారు. వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గోడ పత్రికలు ఆవిష్కరణ



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని మంగళగిరి గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్‌చార్జ్ సిస్టర్ లత ఆధ్వర్యంలో పెదకాకాని పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి మురళీకృష్ణ, సీఐ నారాయణస్వామి చేతుల మీదుగా గొడవ పత్రికలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ఆనందరావు, గుడ్ షెఫర్డ్ ప్రతినిధి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 300 సోలార్ యూనిట్లు

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు 300ల యూనిట్స్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందని వెలుగు ఏపిఎం బాలస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్ సి ఎస్ టిలకు 100యూనిట్స్,ఒ సి లకు 150యూనిట్స్, ఐదు ఎకరాలు భూమి ఉన్నవారికి 50యూనిట్స్ మంజూరయ్యాయన్నారు. కావున ఈ అవకాశాన్ని ఆయా వర్గాలు ఉపయోగించుకోవాలని బాలస్వామి కోరారు.

## ఆవాస విద్యా ప్రణాళికల శిక్షణా కార్యక్రమం



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి ప్రణాళిక మరియు ఆవాస విద్యా ప్రణాళికల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పల్నాడు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వరదా సుబ్బారావు హాజరయ్యారు. మోడల్ స్కూల్ ప్రతిపాదనలకై ప్రతి పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను యుడైజ్ ప్రకారం సరిచూసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏఎల్ఎస్పి శ్రీనివాసరావు , మండల విద్యాశాఖాధికారి రవిచంద్ర వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, వ్యవసాయ శాఖలతో వినుకొండలో సమావేశమైన పల్నాడు జిల్లా జేసీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజక వర్గం పరిధిలోని ఐదు మండలాల రెవెన్యూ వ్యవసాయ శాఖల అధికారులు అనుబంధ శాఖల అధికారులతో వినుకొండ తహశీల్దార్ కార్యాలయం లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో వరి ధాన్యం కొనుగోలు, వెబ్ లాండ్ పరిస్థితులు, 22ఎ కేసులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం,రీ – సర్వే, పిడిఎస్ బియ్యం పంపిణీ, ఇతర రెవెన్యూ అంశాల పై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో నరసరావుపేట ఆర్డిఓ మధులత, ఐదు మండలాల తహశీల్దార్లు సురేష్ తదితరులు, వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్ట్

### 1100గ్రాముల గంజాయి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ వై శ్రీనివాసరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** చెడు వ్యసనాలకు బానిసగా మారి డబ్బు సంపాదన కోసం గంజాయి విక్రయిస్తున్న ఓ యువకుడిని మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి సుమారు రూ.50వేల విలువైన 1100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ కేసు వివరాలను వెల్లడించారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరు ఎం ఎస్ ఎస్ కాలనీకి చెందిన దాసరి లక్ష్మీనారాయణ అనే యువకుడు గత కొంతకాలంగా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నాడు.ఈ నేపథ్యంలో లక్ష్మీ నారాయణ నవులూరు చెరువు వద్ద గంజాయి విక్రయిస్తున్నాడనే సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు రూ. 50 వేల విలువైన 1100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి సురేష్ బాబు 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పినట్లు రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్ తెలిపారు.

# బాలికలు ఉన్నత చదువులు చదవాలి

## విద్యార్థునులకు పల్నాడు జిల్లా కలెక్టర్ పిలుపు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** బాలికలు ఉన్నత చదువులు చదువుకుని తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు కోరారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మహిళల సాధికారత అంతగా లేదని స్వాతంత్రం అనంతరం మహిళలు సాధికారత సాధించడంతోపాటు ఉన్నత చదువుల్లో కూడా రాణిస్తున్నారు అని అన్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 930 మంది మహిళలు ఉన్నారని ఈ రేషియో పెంచవలసిన అవసరం ఉందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారన్నారు.



విద్యా విషయంలో ప్రథమ ర్యాంకులు సాధిస్తున్నారని కొనియాడారు. బాల్య వివాహాలను అరికట్టాలని తదనుగుణంగా తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలన్నారు. కనీసం 25 సంవత్సరంలో వయసు అప్పుడు వివాహాలు జరగాలన్నారు. బాలికలు డిగ్రీ వరకు చదువుకోవాలని అన్నారు. పదో తరగతి తదుపరి చాలామంది విద్యార్థినులు చదువు ఆపేస్తున్నారని అది సరైన విధానం కాదన్నారు. పురుషులతో సమానంగా సమానత్వం ఉండాలన్నారు. కార్యక్రమంలో శంకర భారతిపురం విద్యార్థులు జాతీయస్థాయి కోకో పోటీలకు ఎంపికైన దృష్యా చంద్రిక, రంగమ్మ, సౌమ్యలకు మెమెంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కుముదిని సింగ్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ బి .వి. రవి, డి సి టి ఓ రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ది గుంటూరు మిర్చి కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా నరేంద్రబాబు

**గుంటూరు మేజర్ న్యూస్ :** ది గుంటూరు మిర్చి కమిషన్ ఏజెంట్స్ (దిగుమతి) అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం మిర్చి యార్డు సమీపంలో ఉన్న విఆర్ కె గార్డెన్ నందు జరిగింది. అధ్యక్షులుగా దాది నరేంద్రబాబు, ఉపాధ్యక్షులుగా జంగా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముక్కాల విజయభాస్కర్ రెడ్డి, ఉప కార్యదర్శిగా అన్నపురెడ్డి రవికుమార్, ట్రెజరర్ గా కర్పూరపు కోటేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెద్ద అప్పిరెడ్డి సభా అధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ మిత్రులుగా ఉన్న ఈ నలుగురు ప్రమాణ స్వీకారానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టింది గుంటూరు మార్కెట్ యార్డు అని అన్నారు. సంస్కృతులకు.. సంస్కారాలకు గుంటూరు మార్కెట్ యార్డు ప్రత్యేకగా నిలిచిందన్నారు. వ్యాపారస్తుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉన్న విషయాన్ని మర్చిపోకుండా పని చేయాలని




సూచించారు. వ్యాపారస్తులకు, ప్రభుత్వానికి ఎన్నికైన మీరు ఉండాలని సూచించారు. అసోసియేషన్ అధ్యక్షులు నియమితులైన దాది నరేంద్రబాబు మాట్లాడుతూ ఈ మార్కెట్ యార్డులో గుమస్తాగా ఉన్న తాను నేడు గుంటూరు చిల్లీస్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు స్థాయికి రావడం చాలా సంతోషంగా ఉందని, అలాగే ఈ స్థాయికి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యక్షులు జంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ అందరం ఐక్యంగా ఉండి..అలాగే ఒక కుటుంబంగా ఉండి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, ఎస్. రమేష్, అప్పిరెడ్డి, తోట రామకృష్ణ, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుర్రి సాంబిరెడ్డి, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలన్నింటిని వేగవంతం చేయాలని





## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్**

ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలన్నింటిని వేగవంతం చేయాలని, నోడల్ అధికారులు కార్యదర్శులు చేస్తున్న సర్వేల పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అడ్మిన్ కార్యదర్శులు, నోడల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరం నందు సచివాలయాల కార్యదర్శులు, నోడల్ అధికారులతో సర్వేల పై క్షేత్ర స్థాయిలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారం పై సమావేశం నిర్వహించారు. సదరు సమావేశం నందు తొలుతగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యదర్శులు నిర్వహిస్తున్న వివిధ సర్వేలు క్షేత్ర స్థాయిలో ఎదురవతున్న సమస్యలను ఏవిధంగా అధిగమించాలో, సర్వే నిర్వహించు విధానం పై కార్యదర్శులకు, నోడల్ అధికారులకు వివరించారు. అనంతరం కమీషనర్ కార్యదర్శుల వారీగా మిస్సింగ్ సిటిజెన్స్, పి.పి.సి.యస్, హౌసింగ్ జియో ట్యాగ్, యన్.పి.సి.ఐ, నాన్ రెసిడెంట్ ఇన్ ఏ.పి, యం.యస్.యం.ఈ సర్వే ల పురోగతి పై వివరాలడిగి తెలుసుకొని, మాట్లాడుతూ సర్వేల వేగవంతం పై కార్యదర్శులు, నోడల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించి శనివారం నాటికి సర్వేలు పూర్తి చేయాలన్నారు. ఇక నుండి సర్వేలను సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ, మెరుగైన సేవలను అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం సిటిజెన్ డేటాబేస్ ను సిద్ధం చేయడానికి, సూక్ష్మ, మధ్యతరగతి వ్యాపార సంస్థలకు రాష్ట్ర, కేంద్ర సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సర్వేలు చేస్తున్నామన్నారు. సర్వేకు నగర ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి సచివాలయ కార్యదర్శులకు తగిన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. సదరు సమావేశంలో అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమీషనర్ డి. శ్రీనివాసరావు, సెక్రటరీ పి. శ్రీనివాసరావు, జెడ్.పి డిప్యూటి సి.ఈ.ఓ, డి.సి జి.యస్.డబ్ల్యూ.ఓ మోహన్ రెడ్డి, ఆర్.ఓ రెహమాన్, నోడల్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం ఇచ్చిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేను









- **ఒలింపిక్స్ రజిత పతక విజేత, అర్జున అవార్డు గ్రహీత దీప్తి జివాంజి**
- **రూ.40 లక్షల నగదు పారితోషికాన్ని అందించిన ఎస్ఆర్ఎం**

**మంగళగిరి మేజర్ న్యూస్ :** తాను డిగ్రీ చదువుతున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అందిస్తోన్న సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని ఒలింపిక్స్ రజిత పతక విజేత, అర్జున అవార్డు గ్రహీత దీప్తి జివాంజి అన్నారు. కిందటి సంవత్సరమే తాను నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్ పొందాననీ, అప్పటి నుంచి యూనివర్సిటీ తనకు అన్నింటా తోడ్పాటునందించడమే కాకుండా తన ఉన్నతికి ఎంతగానో దోహదపడిందన్నారు. శుక్రవారం ఉదయం ఆమెను ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం సత్కరించి రూ.40 లక్షల నగదు పారితోషికాన్ని అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్కార సభలో దీప్తి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడా రంగానికి ఎంతో సహకారం అందిస్తున్నాయనీ, పేద కుటుంబంలో పుట్టి ఆర్థిక ఇబ్బందులతో ఇక్కట్లు పడుతున్న తనకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందిస్తున్న ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యా పరంగానూ, ఆర్థికంగానూ సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్, వీసీ మనోజ్కుమార్ అరోరా, డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశీలతో పాటు తనను గైడ్ చేసిన శ్రీపతి, సుస్మిత లకు ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా మాట్లాడుతూ, తమ వర్సిటీ విద్యార్థిని ఒలింపిక్స్‌లో పతకాన్ని భారత్‌కు అందించి అర్జున అవార్డును అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. వివిధ క్రీడాంశాల్లో రాణించే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, అథ్లెట్లకు యూనివర్సిటీ పరంగా సహకారం ఉంటుందన్నారు. స్పోర్ట్స్ డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి మాట్లాడుతూ, 2024-25 సంవత్సరం కింద స్పోర్ట్స్ కోటాలో అడ్మిషన్లు పొందిన 13 మంది విద్యార్థులకు ఈ ఏడాది రూ. 70 లక్షల నగదు అవార్డులను అందిస్తున్నామన్నారు. పారిస్ ఒలింపిక్స్కు భారత్ తరపున పాల్గొన్న మరో విద్యార్థిని దండి జ్యోతికశ్రీకి రూ.20 లక్షల నగదు పారితోషికాన్ని అందిస్తున్నామనీ. అదేవిధంగా జాతీయ స్థాయి పరుగు పోటీల్లో రాణిస్తున్న కుంజా రజితకు రూ.2 లక్షలు, రంగోలి స్వాతికి రూ. 1 లక్ష, ఎం. శిరీషకు రూ.2.5 లక్షలు, బాడ్మింటన్ రాణిస్తున్న సుమైర్ షేకక్కు రూ.1.15 లక్షలతో పాటు మిగతా వారందరికీ కలిపి మొత్తం రూ70 లక్షల నగదు పారితోషికాలను రిపబ్లిక్ డే వేడుకల్లో అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా దీప్తి జివాంజి విజయ ప్రస్థానాన్ని తెలియజేస్తూ రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం యూనివర్సిటీలో త్వరలో జరిగే ఉద్గం జాతీయ క్రీడా పోటీల పోస్టర్ను దీప్తి జీవాంజి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ డాక్టర్ శివప్రసాద్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్కుమార్, డీన్లు డాక్టర్ టామి, డాక్టర్ వినాయక్, డాక్టర్ భరద్వాజ్, సీఎఫ్ఓవో సుమ, డాక్టర్ విష్ణుపథ్, డైరెక్టర్లు పంకజ్ బల్వేరియా, సిద్ధార్థ త్రిపాఠీ, అనిల్ నిగమ్, రేవతి బాలక్రిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైవే నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలోని ఆటోనగర్ ప్రాంతం నందు నూతనంగా నిర్మిస్తున్నటువంటి హైవే నిర్మాణ పనులను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ నేపథ్యంలో రహదారి నిర్మాణంలోని నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైవే నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్మాణదారులకు సూచించారు. అనంతరం రహదారిలో డివైడర్ రింగ్ పై ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలలో ఎటువంటి లోపాలు లేకుండా, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రతకు మొదటి ప్రాధాన్యతనిస్తూ సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా ఆ ప్రాంతంలో జరిగే ప్రమాదాలను గుర్తించి వాటిని నివారించేందుకు తగిన చర్యలను తీసుకోవాలని పోలీసు వారికి తెలియజేశారు. ఈ పరిశీలన ప్రక్రియలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పరిటాల రవి గొప్ప నేత : టిడిపి నాయకుడు



**కారంపూడి మేజర్ న్యూస్ :** రాష్ట్ర టిడిపి నేత స్వర్గీయ పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా ఒప్పిచర్ల టిడిపి నాయకులు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం టిడిపి నేతలు పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కొండపల్లి చిన్న అప్పారావు, మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో పరిటాల రవి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. చిరుమామిళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్వర్గీయ పరిటాల రవి రాయలసీమ ముద్దుబిడ్డగా పేరు పొందారు అని అన్నారు. రాష్ట్రంలో పరిటాల రవి అనే వ్యక్తి తెలియని వారు ఉండరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేయాలి




**ఐసీడీఎస్ గుంటూరు అర్బన్ ప్రాజెక్టు ఈస్ట్-3 సెక్టార్ సూపర్‌వైజర్ బి.జ్యోతి**

**గుంటూరు మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేయాలని ఐసీడీఎస్ గుంటూరు అర్బన్ ప్రాజెక్టు ఈస్ట్%-%3 సెక్టార్ సూపర్‌వైజర్ బి.జ్యోతి పేర్కొన్నారు. చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్య, రక్తహీనత, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికా విద్య ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ ఎండీ ఖాసిం మాట్లాడుతూ ఆడపిల్లలను పాఠశాల విద్యకే పరిమితం చేయకుండా ఉన్నత విద్య వరకు చదివించాలని, తద్వారా స్వశక్తికి ఎదిగే అవకాశాలను కల్పించాలని అన్నారు. బాలికా విద్య కోసం పోరాటం చేసిన మలాలా యూసఫ్‌జాయ్ స్ఫూర్తితో బాలికలు అవరోధాలను అధిగమించి, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ఈసందర్భంగా బాలికా విద్య ఆవశ్యకత చాటుతూ పోస్టర్లు ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నూర్జహాన్, సత్తార్ ఫర్హానా, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# లాభాపేక్ష లేని సంస్థ అక్షయపాత్ర : నారా భువనేశ్వరి




- **ఆత్మకూరు అక్షయపాత్ర కేంద్రీయ వంటశాల సందర్శన**
- **బియ్యం శుభ్రపరిచే యంత్రం ప్రారంభం**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** లాభాపేక్ష లేని సంస్థ అక్షయపాత్ర అని, వేలాది మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. శుక్రవారం ఆమె మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధి ఆత్మ కూరు అక్షయపాత్ర కేంద్రీయ వంటశాలను సందర్శించి బియ్యం శుభ్రపరిచే యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భువనేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ మధ్యాహ్న భోజనం (ఎండీఎం) పథకం "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం" ద్వారా 30వేల మంది పిల్లలకు ఇక్కడి నుండి దాదాపు 25 వాహనాలతో ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ అనేది లాభాపేక్ష లేని సంస్థ అని, భారతదేశంలో మధ్యాహ్న భోజనం ద్వారా పిల్లల పోషకాహార లోపాన్ని పరిష్కరించడానికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వసహాయక(ఎయిడెడ్) పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందించి ఆకలి తీర్చడం అభినందనీయమన్నారు. అక్షయ పాత్ర మంగళగిరి ప్రెసిడెంట్ వంశీధర దాస మాట్లాడుతూ... ఆచార్యులు జగద్గురు శ్రీల ప్రభుపాదుల వారి ఆశయాలతో 1500 మందితో ప్రారంభమైన మధ్యాహ్న భోజన కార్యక్రమం ద్వారా అక్షయ పాత్ర ఈరోజు దేశ వ్యాప్తంగా 13 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని దాదాపు 20వేలకు పైగా పాఠశాలల్లోని 24 లక్షల పైగా పిల్లలకు ప్రతిరోజు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తోందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఎల్సీ పంచుమర్తి అనురాధ, పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, సివిల్ సప్లయస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధ సారధి, టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి,రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, గుంటూరు జిల్లా టీడీపీ జనరల్ సెక్రటరీ పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, దుగ్గిరాల మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని అనిత, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షురాలు బోర్ర కృష్ణ వందన, అక్షయపాత్ర ప్రతినిధులు విలాస విగ్రహ దాస, రఘునందన్ దాస తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా...తీవ్ర గాయాలు






**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని తెల్లపాడు గ్రామానికి చెందిన గుత్త క్రాంతి కుమార్ శుక్రవారం ఉదయం కూరగాయల లోడ్ వేసుకొని ఆటోలో వెళుతుండగా ఫైబర్ గ్రిడ్ కేబుల్ కిందికి ఉండటం వల్ల తెల్లవారుజామున ఆటో తిరగబడి ప్రమాదం జరిగింది. స్థానికులు క్షతగాత్రుని వినుకొండలోని ప్రైవేట్ హాస్పిటల్లో చేర్చారు. క్షతగాత్రుని వివరాలుగుత్తా క్రాంతి కుమార్ వయసు 42 సంవత్సరాలు భార్య ఈశ్వరమ్మ ఇద్దరు ఆడపిల్లలు ఒక మగపిల్లాడు ఆ కుటుంబానికి ఆటోనే జీవనాధారంగా చేసుకొని బతుకుతున్నామని కుటుంబీకులు తెలిపారు.

## బ్రాహ్మణపల్లి నూతన సర్పంచ్‌గా బిట్రా సుభషిని రాజశేఖర్



**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతన సర్పంచిగా బిట్రా సుభాషిని రాజశేఖర్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు, ముందుగా గ్రామపంచాయతీ సెక్రటరీ సురేష్ గ్రామసభ నిర్వహించి ఉప సర్పంచ్ గా ఉన్నటువంటి బిట్రా సుభాషిని కి ఈరోజు నుండి సర్పంచ్ గా ఎన్నికైనట్లు ఆర్డర్ కాపీ అందించడం జరిగింది, ఈ సందర్భంగా నూతన సర్పంచ్ సుభాషిని రాజశేఖర్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారికి మరియు గ్రామస్తులు అందరికీ, మరియు గ్రామ నాయకులకి, పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా ఈరోజు నుండి గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల సాంబశివరావు, గ్రంధి సదాశివరావు, భక్తుల వెంకటేశ్వర్లు, ఓర్చు శ్రీనివాసరావు, బత్తుల సాంబశివరావు, ఓర్చు ప్రసాద్, ఓర్చు వెంకటపతి, టమటం వెంకటేశ్వర్లు, తమటం కోటేశ్వరావు, తమటం వీరయ్య, ఇర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని త్రిపురాపురం గ్రామంలో భూముల రీ సర్వే కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల తహసిల్దార్ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలని సర్వే ప్రారంభించి త్వరగా సర్వే పూర్తి చేస్తామని తహసిల్దార్ చెప్పారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ చండీరాణి, డీటీ బాల వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అందజేత



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని నూజెండ్ల గ్రామానికి చెందిన ఊగిపోయిన బ్రహ్మం మరల శ్రీనివాసరెడ్డి ముత్తినేని వెంకటనారాయణలు పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను రికవరీ చేసి అయినవోలు ఎస్ఐ బి.వి కృష్ణారావు బాధితులకు అప్పగించారు. ఈ నెలలో సుమారు 7 ఫోన్లో రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**గుంటూరు మేజర్ న్యూస్ :** అడవి తక్కెళ్ళపాడులో రాష్ట్ర ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం జరిగాయి. ఈ సందర్భంగా అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన తర్వాత నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుగుతున్నందున జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ వేడుకలో అన్న నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని, తెలుగువాడి కీర్తిని ఢిల్లీ గడ్డ దాకా తీసుకెళ్లి సత్తా చాటిన అన్న నందమూరి తారక రామారావు అన్నారు. అనంతరం స్వర్గీయ తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు. అడవి తక్కెళ్ళపాడు తెలుగుదేశం పార్టీ 41 డివిజన్ ప్రెసిడెంట్ సురేష్

### పండుగలా ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

మాట్లాడుతూ ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నగారి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్న నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తామని, తెలుగుదేశం పార్టీ ని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అడవి తక్కెళ్ళపాడు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జులు ఆళ్ల సతీష్ మాట్లాడుతూ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాలో స్ఫూర్తి నింపిన నాయకుడు నారా లోకేష్ అన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నారన్నారు. అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించుకోవటం ఎంతో సంతోషంగా ఉందని, విగ్రహవిష్కరణకు తన వంతు సహాయం అందించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పసుపులేటి గంగాధర్ మాట్లాడుతూ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆయనను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని ప్రతి ఒక్కరూ ఆ క్రమశిక్షణలో నడుస్తామన్నారు. పసుపులేటి కాటమరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో లోకేష్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు అన్నారు. కార్యకర్తలకు ఇవ్వగలం పాదయాత్రలో వెన్నంటి ఉన్న నాయకులు నారా లోకేష్ అన్నారు. దావులూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా రన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నారన్నారు. తెలుగుదేశం భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి సంక్షేమ నిధి ఏర్పాటుచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అన్న నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. అన్నల దాసు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో నారా లోకేష్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం కోసం దేశ విదేశాల్లో నారా లోకేష్ ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో లోకేష్ కష్టానికి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జనసేన పార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు తాళ్ల నాగరాజ్ యాదవ్, టిడిపి నాయ కులు కొమ్మినేని ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కే శ్రీనివాసరావు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నాపాలెంలో పశు ఆరోగ్య శిబిరం : డాక్టర్ వెంకటేశ్వరరావు

**మాచవరం,మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని చెన్నా పాలెం గ్రామంలో మాచవరం పశు వైద్యశాల ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం శుక్రవారం నిర్వహించడం జరిగిందని పశు వైద్యశాల డాక్టర్ కే వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూడల్లో నట్టల నివారణ 42, ఎద్దులు, గేదెల నట్టల నివారణ 32, మేకలు గొర్రెలు నట్టల నివారణ 1200, చూడి పరీక్షలు13, సాధారణ కేసులు 32 మొత్తం 1309 కేసులు చూసి ఉచిత మందులు అందజేయడం జరిగిందని పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య, రైతులు, ఎస్ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండల సర్వసభ్య సమావేశం





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మేడం జయరామి రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా శాఖల పనితీరు, వారి శాఖలో ప్రగతి నివేదికలపై చర్చించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం తగదన్నారు. జల్జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మాల కొండ య్య, పశువైద్యాధికారి శివాజీ, ఏపీఓ ఆంజనేయ రాజు, పంచాయతీరాజ్ ఏఈ అల్లాభక్షు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆకాష్, ఎలక్ట్రికల్ ఏఈ సుధాకర్, హౌసింగ్ ఏఈ యలమంద, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ అర్జీపై 24 గంటల్లో విచారించి సర్టిఫికెట్ అందించాం

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** వికలాంగులకు పెట్రోల్ మంజూరుకై దృవీకరణ కోసం బాలకృష్ణ అందించిన అర్జీని 24 గంటలలోగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్టిఫికెట్ ని అందించామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో బాలకృష్ణకు సర్టిఫికెట్ ని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్.అగ్రహా రం నివాసి వికలాంగులుడైన టి.బాలకృష్ణ కు స్వయం ఉపాధి చేసుకుంటూ, వికలాంగ కోటాలో ప్రభుత్వం మంజూరు చేసిన 3 చక్రాల వాహనంకు పెట్రోల్ మంజూరు కోసం ద్రువీకరణ పత్రం కోసం గురువారం సాయంత్రం అర్జీ అందించారని, సదరు అర్జీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి 24 గంటల్లోనే అర్జీదారు కోరిన సర్టిఫికెట్ ని అందించామని, అర్జీ పరిష్కారంలో త్వరితగతిన స్పందించిన ఉపా సెల్ పిఓ రామారావుని ప్రత్యేకంగా అభినందించారు.



# గృహాల మధ్య చికెన్ షాపులను తొలగించాలని బాజీ నిరసన వ్యక్తం చేశారు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు పాతూరు కి వెళ్లే దారిలో చికెన్ షాపులు ఉండటం వలన దుర్వాసనకి తట్టుకోలేకఈ సమస్యను పరిష్కరించాలి అంటూ బాజీ తన ఇంటి ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల మధ్య చికెన్ షాపులు ఉండటం వలన భోజనం సమయాల్లో మరియు ప్రధాన రహదారిపై వెళుతున్న ప్రజలకు ఈ షాపులు వల్ల దుర్వాసనకి సంబంధిత వ్యాధులతో బాధపడాల్సి వస్తుంది అని సంబంధిత అధికారులు స్పందించి ఇళ్ళ పక్కన చుట్టుపక్కల షాపుల యజమానులపైతగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా చికెన్ షాప్ ల వద్ద వ్యర్థ పదార్థాలు తీసుకెళ్లే వాహనాలు దారులు రంముల పైన ఎటువంటి పట్టాలు వేయకుండా తీసుకెళ్తుంటే ప్రధాన రహదారిపై కుళ్ళిపోయిన దురవాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అలాంటి వాహందారుల పైన కూడా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేడు జాతీయ ఓటరు దినోత్సవం

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసిల్దార్ భవాని శంకర్ తెలిపారు. ఓటు హక్కు సక్రమ వినియోగం ద్వారా ప్రజాస్వామ్య విలువలను పెంచటం, ఓటరు నమోదు వివరాలను పెంచే ఉద్దేశ్యంలో భాగంగా " నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ షూర్ "నినాదంతో "15 వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం" నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో మండల స్థాయి అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, స్వయం సహాయక గ్రూపులు, అధికారులు, అందరూ బూత్ లెవెల్ అధికారులు పాల్గొనాలని తహసిల్దార్ కోరారు.

# చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన విజయవంతం

**కొమ్మాలపాటి శ్రీధర్**



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను దావోస్ సదస్సు వేదికగా ప్రపంచ దేశాలకు చాటడం ద్వారా పర్యటన విజయవంతమైందన్నారు. జ్యూరిచ్ లోని హిల్టన్ హెూటల్ లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ తో సమావేశ%శీ%,స్విస్ కంపెనీలు ఓర్లికాన్, స్విస్ మెన్, ఆంగ్స్ ఫిష్టర్, స్విస్ టెక్స్టైల్స్ సంస్థల సీఈఓ లతో ఏపీ లో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు.



సీఐఐ నిర్వహించిన ప్రత్యేక సెషన్ లో పాల్గొని గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ పై ఎంతో ఆసక్తిదాయకంగా ప్రసంగించి, స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ లోని 10 మార్గదర్శక సూత్రాల గురించి వివరించారు. ప్రపంచం లోకెల్లా అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీ మార్స్క సంస్థ సీఈఓ తో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మార్స్క సీఈవో విన్సెంట్ క్లర్క్ ఆసక్తి చూపడం తో తిరుపతి లేదా విశాఖలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి, నెట్వర్క్ భాగాల తయారీకి సిస్కో సంస్థను ఆహ్వానించారు. విశాఖలో పెట్రో కెమికల్ రంగంలోని యూనిట్ల స్థాపనకు, తిరుపతి లో సెమీ కండక్టర్ యూనిట్ స్థాపనకు దక్షిణ కొరియా సంస్థ ఎల్జి కెమ్ సంస్థను ఆహ్వానించారు, కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈఓ ను ఇంటిగ్రేటెడ్ బ్రూవరి, బాటిల్ యూనిట్ ను ఏపీలో ఏర్పాటు చే య ం వ ల ని ం ది గా కోరారు. దిగ్గజ స్టీల్ కంపెనీ ఆర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మి .ఎన్. మిట్టల్ , సీఈవో ఆదిత్య మిట్టల్ తో సమావేశం అయ్యి వెల్స్ పన్ చైర్మన్ బికే గోయింకా తో ఏపీలో పెట్టుబడుల కోసం ఆహ్వానించారన్నారు. దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ ఐటి ,విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తద్వారా నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను సాధించాలని అహర్నిశలు కృషి చేశారు. తన పుట్టినరోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి మంచి ఫలితాలే లభిస్తున్నాయని ,దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సీఈవో రవికుమార్ తో మంత్రి లోకేష్ చేసిన చర్చలు ఫలించాయన్నారు. ఈ విధంగా దావోస్ లో మూడు రోజులపాటు చంద్రబాబు గారి బృందం దిగ్గజ కంపెనీలతో వరుస సమావేశాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి గల అనుకూలతను వారికి వివరించడం ద్వారా వారు ఏపీలో పెట్టుబడులకు పెట్టడానికి ముందుకు వచ్చే విధంగాఒప్పించడం ద్వారా దావోస్ పర్యటన విజయవంతమైన అన్నారు

## మాచవరంలో పురుగుల మందు షాప్ డీలర్‌పై 6ఏ కేసు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మాచవరం గ్రామంలో శ్రీ వీరాంజనేయ ట్రేడర్స్ పురుగుమందుల దుకాణం నందు విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, ఓ-పారం లేనటువంటి రూ.1.8 లక్షల ఎరువులు, రూ . 1.4 లక్షల పురుగుమందులను గుర్తించి సంబంధిత డీలర్ పై 6-ఎ కేసు నమోదు చేయడం జరిగింది. తనిఖీలో విజిలెన్స్ సి.ఐ పి. శివాజీ విజిలెన్స్ వ్యవసాయ అధికారి. సి.హెచ్. ఆదినారాయణ, మండల వ్యవసాయ అధికారిని కే. రామమ్మ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**దేవరాయ బోట్ల పాలెంకు చెందిన కనపర్తి మాణిక్యరావు**



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటకృష్ణాపురం గ్రామంలోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని దేవరాయబోట్ల పాలానికి చెందిన కనపర్తి కనకరాజు రిమాండ్ చేశారు. శుక్రవారం సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ అలేఖ్య లెక్కల టీచర్ ఆ స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న కనపర్తి మహేందర్ ను విచక్షణ రహితంగా కొట్టి అనేక రకాలుగా హింసించిందని, అంతేకాకుండా స్కూలు యాజమాన్యం కూడా అనేక రకాలుగా వాదించారని వాపోయారు. ఇదేమని అడిగినందుకు మీ దిక్కున చోట చెప్పుకోండి మాకేం కాదని బెదిరించారని తెలిపారు. మాలాంటి బాధితులు ఆ స్కూల్లో చాలామంది ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే ఆ స్కూలుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## జగన్‌కు భారీ షాక్...

**రాజకీయాలకు విజయసాయి రెడ్డి గుడ్ బై!**



**గుంటూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పేసారు. ఈ నిర్ణయం పూర్తిగా తన వ్యక్తిగత విషయమని.. ఇకపై ఏ పార్టీలో చేరనని తెలిపారు.వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాజకీయాలకు గుడ్ బై చెప్తేస్తున్నట్లు ట్వీట్టర్ వేదికగా తెలిపారు. రేపు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని%ొ%. ఇది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని, ఏ పార్టీలోనూ చేరడం లేదని వెల్లడించారు. సీఎం చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగత విభేదాలు లేవు.. పవన్ కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉందని తెలిపారు. "రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను.రాజ్యసభ సభ్యత్వానికి రేపు 25వ తారీఖున రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీ లోను చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడంలేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తి గతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వై యస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్ గారికి, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మ గారికి సదా కృతజ్ఞుడిని. జగన్ గారికి మంచి జరగాలని కోరుకుంటున్నా.పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్ గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ మరియు రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీ గారికి, హెూం మంత్రి అమిత్ షా గారికి ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు గారి కుటుంబంతో వ్యక్తి గతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్ గారితో చిరకాల స్నేహం ఉంది.

**నా భవిష్యత్తు వ్యవసాయం**

సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాను." అంటూ ఎక్స్ వేదికగా తెలిపారు.

# కాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



- లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ నిర్వాహకురాలు, న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ
- ఉచిత హర్ట్, బ్రెయిన్, కాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌లో 250 మందికి పైగా వైద్య పరీక్షలు

**గుంటూరు మేజర్ న్యూస్ :** లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ గుంటూరు వారిచే న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ పెదకాకని గుడి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానం ముఖ్య అర్చకులు నందివెలుగు కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత హర్ట్, బ్రెయిన్, కాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను పెదకాకని మండలం వెనిగండ్ల గ్రామం నందు నిర్వహించారు. క్యాంప్‌ను 250 మందికి పైగా గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ క్యాంప్‌లో నిర్వహించిన కాన్సర్ పట్ల అవగాహన కార్యక్రమంలో సర్జికల్ అంకాలజిస్ట్



డాక్టర్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈమధ్య కాలంలో కాన్సర్ వ్యాధి ఎక్కువగా వస్తుంది, ప్రతి 10 మందిలో ఒకరికి కాన్సర్ సంభవిస్తుంది. ముఖ్యంగా స్త్రీ లలో వచ్చే గర్భాశయ కాన్సర్, రొమ్ము కాన్సర్ లు మాత్రమే కాకుండా అందరిలో వచ్చే లంగ్ కాన్సర్, జిఐటి నోటి కాన్సర్ లు ఎక్కువగా మన భారత దేశంలో వస్తున్నాయి. వంశపారంపర్యంగా క్యాన్సర్ ఉన్నవారు, ధూమపానం అలవాటు ఉన్నవారు ఆకలి లేక పోవుట, తగ్గని దగ్గు, గొంతు బొంగురు పోవడం, కణితులు ఉన్నవారు, రొమ్ములో గడ్డలు, థైరాయిడ్ గడ్డలు, మలం లేదా మూత్రంలో రక్తం పడటం, మానని పుండ్లు వంటి లక్షణాలు ఉంటే జాగ్రత పడాలి. ఇవుడు చిన్న చిన్న పరీక్షలతో (పాప్ స్మియర్, మమోగ్రామ్, సిటి చెస్ట్, ఎండోస్కోపీ, బయప్సీ) కాన్సర్‌ను గుర్తించవచ్చు. కాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు అని అన్నారు. ఈ క్యాంప్ నందు బిపి, షుగర్, ఈసీజీ, కార్డియాలజీ కన్సల్టెషన్, న్యూరాలజీ కన్సల్టెషన్, క్యాన్సర్ స్పెషలిస్ట్ కన్సల్టెషన్ లను ఉచితంగా నిర్వహించి మందులు అందించారు. ఈ క్యాంప్ లో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ అయ్యప్ప శ్రీనివాస్, న్యూరాలజిస్ట్ డాక్టర్ దీప్తి, కార్డియాలజీస్ట్ డాక్టర్ ఫణి రాజ్, డాక్టర్ మధు, హెచ్ ఆర్ మేనేజర్ అభిషేక్, షాహిద్, మణికంఠ పాల్గొన్నారు.

# మెరుగైన మౌలిక వసతుల కల్పననకు జిఎంసి అధిక ప్రాధాన్యత

**అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలి - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేయాలని, పనులను ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టితో పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఏటి అగ్రహారం, అంకిరెడ్డి పాలెం, నల్లపాడు, సైనిక పురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించి, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పననకు జిఎంసి అధిక ప్రాదాన్యత ఇస్తుందన్నారు. డ్రైన్లు, రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఆ దిశగా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపుకు ముందే చేపట్టిన అభివృద్ధి పనులను నేరుగా పరిశీలిస్తామన్నారు. పనుల్లో నాణ్యత లోపాలు గమనిస్తే సంబందిత కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టు లో పెట్టడంతోపాటు, పర్యవేక్షణ అధికారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తొలుత ఏటి అగ్రహారం మస్టర్ పాయింట్ ని పరిశీలించి కార్మికుల, కార్యదర్శుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, జీరో బ్లాక్ స్పాట్స్, తడిపొడి వ్యర్థాల విభజన జరిగేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు సమన్వయంతో కృషి చేయాలన్నారు. పర్యటనలో డిఈఈ సతీష్ కుమార్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |